www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -360 ఆదివారం 23 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## దక్షిణాది రాష్ట్రాలకు పెనుముప్పు

### అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్

డీలిమిటేషన్‌కు తాము వ్యతిరేకం కాదు

### దక్షిణాదికి అన్యాయం చేయొద్దు


- అలా చేస్తే లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుంది
- అక్కడ మన వాణి వినిపించడం కష్టం
- ప్రజామోదం లేని నిర్ణయాలు జరుగుతాయి
- విద్యార్థులకు అవకాశాలు దక్కకుండా పోతాయి
- రైతులకు గిట్టుబాటు ధర రాదు
- నిధుల కోసమూ పోరాటం చేయాల్సిందే
- ప్రజాస్వామ్యంలో ప్రజలకు అధికారం ఉండదు
- అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్
- సమావేశానికి హాజరైన పినరయి విజయన్,
- రేవంత్, కేటీర్, భగవంత్‌మాన్, డీకే శివకుమార్
- అన్ని పార్టీల అభిప్రాయాలు సేకరించిన స్టాలిన్
- కేంద్రానికి నివేదిక అందిస్తామని వెల్లడి


2లో

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హెూటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు.

## హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు



న్యూఢిల్లీ,మార్చి 22, ప్రజావినికిడి::ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. మిగతాది 2లో...

## జనాభా ఆధారిత పునర్విభజనను వ్యతిరేకిస్తున్నాం




**పన్నుల రూపంలో భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం: రేవంత్ రెడ్డి**

**పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం**

**ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమన్న ముఖ్యమంత్రి**

చెన్నై, మార్చి 22, ప్రజావినికిడి:
పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...

## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

**విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన**



న్యూఢిల్లీ,మార్చి 22, ప్రజావినికిడి:
రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. మిగతాది 2లో...

## ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి

**తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే**

**ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం**

**ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం**

**కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్**



గజ్వేల్,మార్చి 22, ప్రజావినికిడి:
రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. మిగతాది 2లో...

## నెలాఖరులోగా ఐదెకరాల వరకు రైతు భరోసా

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రితుమ్మల**

**రూ.2లక్షలకు మించిఉన్న రుణాలను మాఫీ చేయలేదనినిరసిస్తూ బిఆర్ఎస్ నేతల వాకౌట్**

**అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపైచేతులెత్తేసిన సర్కార్ : హరీశ్**



హైదరాబాద్:మార్చి 22, ప్రజావినికిడి:
ఐదెకరాల వరకు రైతు భరోసాను ఈ నెలాఖరులోగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు శాసనసభలో శనివారం రాత్రి ప్రకటించారు. ఇప్పటివరకు మూడెకరాల వరకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయ గా మూడు నుంచి ఐదెకరాల మధ్య భూమి కలిగిన వారికి నెలాఖరులోగా రై తుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి వివరించారు. అయితే ఈ సందర్భంగా ప్రభుత్వ గతంలో ప్రకటించిన విధంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఇప్పటికే చేశామని పేర్కొన్నారు. మిగతా 2లో...

## మళ్ళీ గ్రామ పాలనా అధికారులు

### రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారులు పోస్టుల మంజూరు



హైదరాబాద్:మార్చి 22, ప్రజావినికిడి:గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు (జిపిఓలను) మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ విఆర్ఓలు, మాజీ విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకొని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది.

ఇటీవల కేబినెట్ భేటీలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గతంలో విఆర్ఓలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం దరఖాస్తులను తీసుకోనుంది. ఉగాది తర్వాత 50 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

**సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు: లచ్చిరెడ్డి**

10,954 జిపిఓ పోస్టులను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జేఎసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థను అందుబాటులోకి ప్రభుత్వం తెలుస్తుందన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు పెను ముప్పు

చెన్నై, మార్చి 22, ప్రజావినికిడి:
బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. కేటాయింపుల నుంచి విపత్తు సాయం దాకా అన్నింటా వివక్ష ఉందని మండిపడ్డారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హొటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు. ఈ సమావేశంలో సీఎం స్టాలిన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. అన్ని వర్గాల ప్రజల పోరాట ఫలితంగా దేశం ఏర్పడిందన్నారు. భారత సమాఖ్యను కాపాడటానికి ఇది ముఖ్యమైన రోజు అని.. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డీలిమిటేషన్ సొంత దేశంలో వారిని శక్తిహీనులుగా చేస్తుందన్నారు. మన సంస్కృతి, గుర్తింపు, ప్రగతి, సామాజిక న్యాయం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇది సంఖ్యల గురించి కాదు.. ఇది అధికారం గురించి అని పేర్కొన్నారు. మన రాష్ట్రాలకు సంబంధించి ఇతరులు నిర్ణయం తీసుకుంటున్నారని.. అది రాష్ట్ర ప్రజల ఉనికి లేకుండా చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మనం ఐక్యంగా ఉన్నామని.. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ దక్షిణాది రాష్ట్రాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్నిర్మాణం ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ మనుగడే ఉండదన్నారు. కేంద్రం సూచనలు పాటించి జనాభా నియంత్రణ చేసిన సౌత్ రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న షాక్ ఇదన్నారు. మంచి మనం చేస్తే.. దానికి మనల్ని కేంద్రం శిక్షించేందుకు పావులను కదుపుతున్నదని అన్నారు.. దీనికి అంగీకరిస్తే ఇక కేంద్రం చెప్పినట్లే మనం అంతా తల ఊపాల్సిందేనని అన్నారు.. దీనిపై అందరి అభిప్రాయాలను తీసుకుని కేంద్రానికి సూచనలు ఇచ్చేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు స్టాలిన్ స్పష్టం చేశారు.
నియోజకవర్గ పునర్విభజన న్యాయబద్ధంగా జరిగే వరకూ తమ పోరాటం ఆగదని సీఎం స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరగకూడదనిచ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఏ చర్యనూ తాము వ్యతిరేకించట్లేదన్నారు. ఇది న్యాయమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రభావితం చేయకూడదని, ఈ నిరసన నియోజక పునర్విభజనకు వ్యతిరేకంగా కాదన్నారు. న్యాయబద్ధంగా పునర్విభజన జరగాలని స్టాలిన్ చెప్పారు. దీని కోసం రాజకీయ, న్యాయ నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తీర్మానాన్ని ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన ప్రతినిధులు అంతా దీనికి ఆమోదం తెలిపారు. కాగా, ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన 14 మంది రాజకీయ నేతలు పాల్గొన్నారు. ఏపీ నుంచి ఒక్క పార్టీ కూడా తమ ప్రతినిధులను పంపలేదు.. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు.

# నెలాఖరులోగా ఐదెకరాల వరకు రైతు భరోసా

ఆ పైన ఉన్నవాటికి చేయడం లేదని, అది తమ హామీ కాదని మంత్రి స్పష్టం చేశారు.
ఇప్పటివరకు రూ. 2 లక్షలలోపు రుణం ఉన్న 25 లక్షల రైతుల కుటుంబాలకు రూ.20,616 కోట్లు జమ చేశామన్నారు. రుణమాఫీపై మంత్రి చేసిన ప్రకటనను తప్పుపడుతూ బిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు మంత్రి ప్రకటనతో బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు ఉన్న రుణానికి ఆ పైనున్న వడ్డీని చెల్లించే రైతులకు ఈ పథకాన్ని వర్తిస్తామని ప్రక టించారని మరి వారి సంగతేంటి? అని హరీశ్‌రావు నిలదీశారు. తాము ఎన్నికల్లో హామీ ఇచ్చింది రెండు లక్షల రుణానికి మాత్రమే మాఫీ చేస్తామని చెప్పామని, దానికి కట్టుబడే చేశామన్నారు. ఆ పైనున్న వాటికి చేయడం మా హామీ కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

### అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కార్: హరీశ్ రావు

వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటనతో రుణమాఫీ కథ ముగించే కుట్ర చేస్తున్నారని స్పష్టమవుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు లక్షల పైన రుణం ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏమిటని, నమ్మి ఓటేసిన పాపానికి నయవంచన చేసింది కాంగ్రెస్ సర్కారని ధ్వజమెత్తారు. మంత్రి ప్రకటనకు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి ఎలాంటి పొంతన లేదని, ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల సిఎం రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేసి తీరాలని డిమాండ్ చేశారు.
రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి ని ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుంది. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూనే ఉంటుంది. రుణమాఫీ హామీ అమలును ప్రణాళిక ప్రకారం అటకెక్కించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇలా ఉండగా, సభలో శనివారం పశుసంవర్ధక, మత్స్యపరిశ్రమ, కార్మిక మరియు ఉపాధి కల్పన, వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, విద్యా వైద్య, కుటుంబసంక్షేమం, రవాణా, బిసి సంక్షేమం తదితర శాఖలకు చెందిన పద్దులకు సభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను సోమవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు.

# జనాభా ఆధారిత పునర్విభజనను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)
డీఎంకే ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయపరమైన పరిమితులు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.
నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని నిలువరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్లను పెంచకుండా రాష్ట్రాల్లో అంతర్గత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో 1976లో సీట్లను పెంచకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారని గుర్తు చేశారు.
జనాభా ఆధారిత పునర్విభజన ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిని ఉత్తరాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించవద్దని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు.తెలంగాణ వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించిందని, జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో వృద్ధిని నమోదు చేసిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లింపులు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రూపాయి చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలు, తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆయన తెలిపారు. అదే బీహార్‌కు రూ.6.06, ఉత్తరప్రదేశ్‌కు రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర తిరిగి వస్తున్నాయని ఆయన వివరించారు.

# నిధుల్లోనూ నష్టపోతాం



**పార్లమెంటు సీట్ల పునర్విభజనతో దక్షిణాదికి అన్ని రకాలుగా నష్టం**
**ఆర్థిక నియంతృత్వం వచ్చే ప్రమాదం**
**దేశంకోసం జనాభాను నియంత్రించాం..**
**జీడీపీకి 36 శాతం వాటా అందిస్తున్నాం**
**అయినా మనల్ని శిక్షిస్తున్నారు..**
**డీలిమిటేషన్ అంటే పుండు మీద కారమే**
**దేశాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్న రాష్ట్రాలకు రివార్డు ఇస్తామంటారా?**
**దీన్ని నిలదీయాల్సిందే: కేటీఆర్**

చెన్నై, మార్చి 22, ప్రజావినికిడి:
నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గటం మాత్రమే కాదు.. ఆర్థికపరమైన అంశాల పరంగా, నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశ జీడీపీకి 36 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రప్రభుత్వ వివక్ష కొత్తేమీ కాదని, ఇటీవల ఈ వివక్ష, అన్యాయం మరింత పెరిగాయని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్నీ ఉత్తరాదికే పరిమితమవ్వడం ఇందుకు ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. వివక్షను పెంచేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువస్తోందన్నారు. ఇప్పటికే అన్యాయానికి గురైన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పుండు మీద కారం రుద్దటమేనన్నారు. 'దేశంలో ఏ రాష్ట్రమూ మరో రాష్ట్రం మీద ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఉండకూడదు. అదే సిసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర దక్షిణ రాష్ట్రాల వ్యవహారం కాదు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం చేకూర్చే అంశం. కేవలం జనాభా ఆధారంగా సీట్లు పెరిగితే సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. మనమంతా భారతీయులం. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉంది. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశమే భారతదేశం అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు' అని కేటీఆర్ తెలిపారు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చే అంశాన్ని తాము వ్యతిరేకించడం లేదని, నిధుల కేటాయింపులో వివక్షను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.
దేశాభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని, అటువంటప్పుడు ఇప్పుడు డీలిమిటేషన్‌లో ఆ రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చటం ఏ విధంగా సరైందని ప్రశ్నించారు. దేశాన్ని వెనుకబాటుకు గురి చేసిన వారికి రివార్డు ఇవ్వడం లాంటిదే ఇదని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి, భారత్ సూపర్‌పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలను ప్రోత్సహించాలిగానీ శిక్షించటం కాదని హితవు పలికారు. పరిపాలనలో, ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా ఉన్నప్పటికీ, తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదన్నారు.



# ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

(మొదటి పేజి తరువాయి)
హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది.
యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

## రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

హైదరాబాద్,మార్చి 22, ప్రజావినికిడి:దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

(మొదటి పేజి తరువాయి)
88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

# అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీ కథను ముగించే కుట్ర

హైదరాబాద్,మార్చి 22, ప్రజావినికిడి:
అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం రుణమాఫీ కథను ముగించే కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి మాటలు విని రూ.2 లక్షలకన్నా ఎక్కువున్న రుణాలను రైతులు అప్పులు చేసి మిత్తితో సహా బ్యాంకులకు చెల్లించారని తెలిపారు. అలాగే రూ.2 లక్షలలోపు రుణాలు తమకెప్పుడు మాఫీ అవుతాయా అని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. బ్యాంకులు, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని చెప్పారు.



అయితే రూ.2లక్షలపైన ఉన్న రుణాలను మాఫీ చేయబోమంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో చేసిన ప్రకటనతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయిందన్నారు. రూ.2లక్షలలోపు, రూ.2లక్షల పైన రుణం ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌రెడ్డిని ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుందని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 23 మార్చి 2025

# మామిడిపల్లి గ్రామంలో

## రంజాన్ పండుగ నిత్యవసర సరుకుల పంపిణీ..







ప్రజావినికిడి,(నందిగామ):
పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు నందిగామ మండలం మామిడిపల్లి గ్రామం లో రంజాన్ పండగ తోఫాలను పంపిణీ చేశారు.ఈ పండగ బహుమానాలను మాజీ ఉప సర్పంచ్ ఉడుత సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా ముస్లింలకు నిత్యావసర సరుకులు, అందజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు గౌస్ పాష మామిడిపల్లి ఉపసర్పంచ్ లు హనుమంత్ రెడ్డి ఉడుత సత్యనారాయణ, పాష,బషీర్, జాంగిర్,ఫకీర్,మైపాల్ రెడ్డి,రాఘవేందర్, మహబూబ్,సలీం, మనోహర్ కృష్ణ యాదవ్ చిట్టి యాదవ్ శివ యాదవ్ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీవైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అన్యువల్ డే వేడుకలు..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): శనివారం రోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్యువల్ డే వేడుకలలో ముఖ్య అతిథులు గా బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుశీల్ వర్మ,ప్రిన్సిపల్స్ స్పందన పార్టీ నాయకులు రవిశంకర్,చిన్న యాదవ్,భార్గవ్,దిలీప్ గౌడ్,అజయ్ తదితరులు ఉన్నారు.

# మీ అడుగుజాడల్లో మేము సైతం :ప్యటఅశోక్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్యటఅశోక్ కుమార్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గత మూడు పర్యాయాలు భారతీయ జనతా పార్టీ ఉమ్మడి రంగారెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా జిల్లా నలుమూలల పార్టీని బలోపేతం చేయడంలో పూర్తిస్థాయిలో అహర్నిశలు పనిచేస్తూ కాషాయవాదిగా కమల నాధుడిగా అనేక పర్యాయాలు రంగారెడ్డి జిల్లా కథానాయకుడిగా అందరివాడిగా బిఎన్ నరసన్న గా,నరసింహారెడ్డి గా అనేకమంది కార్యకర్తల గుండెల్లో నిలిచిన వ్యక్తిగా,పార్టీ సిద్ధాంతం కోసం అనేక సంవత్సరాలు ఒకే జెండా ఒకే ఎజెండా తో కదులుతూ,మంచి చెడులు అన్నింటిని కలుపుకొని పోయి ముందుకు నడుస్తున్న నాయకుడిగా అనేకమంది కార్యకర్తలను తీర్చిదిద్దడంలో ఒక శిక్షకుడిగా ముందుకు నడిపినారు. "పార్టీ ఫస్ట్" "పర్సనాల్ లాస్ట్" అనే పదానికి మీరే ఒక అర్థం.మీ నేతృత్వంలో అనేకమంది కార్యకర్తలకు పార్టీలో మంచి అవకాశాలు కల్పిస్తూ పార్టీ అభివృద్ధి దిశగా ముందుకు నడిపించే నాయకుడిగా పూర్తిస్థాయిలో విజయవంతంగా నడిపించి నటువంటి బొక్క నరసింహారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు.మీరు పార్టీలో మరింత ఉన్నత స్థానంలో ఉంటూ మాఅందరికీ ప్రేరణ కల్పిస్తారని భావిస్తున్నాం.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

## శ్రీ సీతారామ కళ్యాణానికి 5,116 రూపాయల విరాళం అందజేసిన కంతాల మంజుల..

## దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం





ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణ మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, రాబోయే శ్రీరామ నవమి వేడుకలకు దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని అందుకు దాతలు, భక్తులు సహకరించాలని కోరారు.వచ్చే నెల 6న నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణానికి తమ వంతుగా ఫరూక్ నగర్ కు చెందిన కంతాల మంజుల 5,116 రూపాయలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా పలువురు భక్తులు తమవంతుగా విరాళాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,అన్నారం రఘు గౌడ్, జి.వసంతరావు, గడ్డమీది రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలి...

## స్కాలర్షిప్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు...విద్యార్థుల హక్కు.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాద్ నగర్ శాఖ..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ అంశంపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాద్ నగర్ నగర కార్యదర్శి నవీన్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో డిగ్రీ విద్యార్థులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగాశంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూఅసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విధ్యారంగానికి సరైన కేటాయింపులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, మూడు లక్షల కోట్ల పైచిలుకను బడ్జెట్ ప్రవేశపెడితే అందులో 10% కూడా విద్యకు కేటాయించకపోవడం బాధకరమని మండిపడ్డారు.బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని విస్మరించిందని, రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన విద్యా కమిషన్ 20% నిధులు కేటాయించాలని సూచించిన కూడా విద్యా కమిషన్ సూచనలను కూడా తుంగలో తొక్కిందని పేర్కొన్నారు. ఒకవైపు చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాలు 12 -13 % నిధులు విద్యకు కేటాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో అది 7% పరిమితం కావడం షోచనీయమని, తెలంగాణలో 1023 పాఠశాలలో ఉన్నాయని 662 పాఠశాలలకు సొంత భవనాలు లేవని సరైన వసతులు లేవని విద్యలో ప్రపంచంతో పోటీ పడలేక దశాబ్ద కాలం పాటు వెనుకబడి పోతున్నామని వాటిని అధిగమించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశపెడుతున్న వారిని మంత్రి తమ ప్రసంగంలోనూ ప్రస్తావించారని విమర్శలు గుప్పారు.
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుని ఎబివిపి స్వాగతిస్తున్నదని, ఒకవైపు 8000 వేల కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల వల్ల విద్యార్థులు కనీసం సర్టిఫికెట్లు తీసుకోవడానికి కూడా అరిగోస పడుతుంటే యాజమాన్యాలు వేధింపులు తట్టుకోలేక విద్యను మధ్యలోనే ఆపేస్తుంటే బడ్జెట్లో కనీస కేటాయింపులు చేయకుండా వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిందని అన్నారు. వెంటనే బడ్జెట్ను సవరించి 15% నిధులను కేటాయించి విద్యారంగం పట్ల ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎబివిపి డిమాండ్ చేస్తున్నదని,లేకపోతే విద్యార్థి సమాజం నుండి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని ఎబివిపి హెచ్చరిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ చందు, ఎస్ఎఫ్ డి కన్వీనర్ కే. మహేందర్,నవీన్ , సాయి,జశ్వంత్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ గవర్నర్ నరసింహన్దంపతులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్న కేటీఆర్..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** మాజీ గవర్నర్ నరసింహన్దంపతులను చెన్నైలోని వారి నివాసంలో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కేటీఆర్తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఉన్నారు.



# రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్య లేదు

## రాజీవ్ యువ వికాస పథకం అమలుపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

## సమీక్ష సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ :మార్చి 22, ప్రజావినికిడి:**
ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువత జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం అధికారులు అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్దేశించారు. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాస పథకం అమలు గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేల మంది పైగా ఉద్యోగ నియామక పత్రాలు



అందించామని, ఉద్యోగాలు రానటువంటి యువత వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడటానికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు నిబద్ధతతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని సూచించారు.వనరుల సమీకరణకు ముందస్తు ప్రణాళికలు : రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడానికి ముందే వనరుల సమీకరణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, ఈ పథకానికి నిధుల సమస్య కూడా లేదని ఈ సందర్భంగా వివరించారు. రాజీవ్ యువ వికాస పథకంలో లబ్ధిదారుడికి మంజూరి పత్రం అందజేసినప్పటి నుంచి ఎంపిక చేసుకున్న యూనిట్ ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో స్థిర పడేంత వరకు కావలసిన సహకారాన్ని అందిస్తూ యువత జీవన ప్రమాణాలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.

# హిజ్రాలు,కిరాయి రౌడీలతో దాడులకు యత్నం..

**రైతుల నుండి భూములు కొనుగోలు చేసి వెంచర్ చేశా..**

**వెంచర్ లోని ప్లాట్లను నార్త్ ఇండియన్స్ కు అమ్మేశా..**

**తనను చంపడానికి బెదిరిస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ బి.నరేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు..**

**9ఎకరాలకు పైగా ప్లాట్ల స్థలాల హద్దులు ధ్వంసం..15 లక్షల నష్టం..**

**రాజకీయంగా అడ్డుకునేందుకు తనపై కుట్రలు చేస్తున్నారు..**

**కొంతమంది యూట్యూబ్ ఛానల్ లపై పరువు నష్టం దావా వేస్తా..**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ గ్రామంలోని రైతుల నుండి స్వయంగా వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వెంచర్ ను ఏర్పాటు చేశానని ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి వివరించారు. శనివారం మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,కంసాన్ పల్లి గ్రామంలో ని వ్యవసాయ భూములకు రెవెన్యూ రికార్డుల ప్రకారం టిపాన్ లేదని వివరించారు.రైతులు సాగు చేసే భూములు ఒక వద్ద ఉంటే సర్వేనెంబర్ మరోచోట ఉంటుంది.ఇలా గ్రామం మొత్తం 90% భూములు ఉన్నాయని,గత కొన్నేళ్ల క్రితం రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఎక్కడ సాగు చేసుకుంటే అక్కడే సర్వే చేసి రైతులకు భూములను అప్పగించాలని తాము కోరడం జరిగిందని నరేందర్ రెడ్డి వివరించారు. సర్వేనెంబర్ 80లో తాను గ్రామ రైతుల నుండి వ్యవసాయ భూములను కొనుగోలు చేసి సుమారు 60 ఎకరాల్లో వెంచర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వెంచర్ లోని ప్లాట్లను ఇప్పటికే నార్త్ ఇండియన్ వాళ్లకు 90% ప్లాట్లను విక్రయించడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు. సుమారు 11 సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పది ఎకరాల్లో చేసినట్లు వివరించారు. ప్రస్తుతం కొంతమంది ఎన్నారై లు వచ్చి ఈ పొలం మాది అంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఏ సర్వే నెంబర్లు భూమి కొన్నారు.ఎక్కడ ఉంది అనే విషయాలు తెలియకుండానే కొంతమంది వ్యక్తులు వచ్చి తనపై దౌర్జన్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కంసాన్ పల్లి గ్రామ శివారులోని భీమారం కు చెందిన కొంతమంది వ్యక్తులు ఎన్నారై తో చేతులు కలిపి వెంచర్ లోని రాళ్లను ధ్వంసం చేసి సుమారు 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం చేశారని వాపోయారు. వాస్తవాలు తెలుసుకొని భూమి వద్దకు వస్తే బావుంటుందని ఎన్నారై కి చెప్పినప్పటికీ పట్టించుకోకుండా కొంతమంది రౌడీలను, హిజ్రాలను తీసుకువచ్చి తనపై దాడులు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని వాపోయారు. గ్రామంలో 2012లో సర్వేనెంబర్లు 62,63, 80,81,82,84,85,89, 104 తదితర సర్వే నెంబర్లలో 2012 సంవత్సరంలో సుమారు 56 ఎకరాల భూమిని తాను కొనుగోలు చేయడం జరిగిందని నరేందర్ రెడ్డి వివరించారు.ఈ భూమిపై 2014 - 2016 మధ్య నాలా కన్వెన్షన్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని లక్ష్మీ గార్డెన్ సిటీ వెంచర్ను అప్పట్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వెంచర్ లో 800 లకు పైగా ప్లాట్లను ఏర్పాటు చేసి వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించడం జరిగిందనీ వివరించారు.మూడు రోజుల క్రితం ఎన్నారై శ్రీనివాస్ రాజేంద్ర కుమార్ తో పాటు అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాస్ రెడ్డి రాచూరి విజయేందర్ రెడ్డి రాచూరి మాధవరెడ్డి హైదరాబాద్ కు చెందిన 50 మందికి పైగా డీసీఎం, ఇన్నోవాలు,కమాండర్ జీపులు తదితర వాహనాలు పెద్ద ఎత్తున వెంచర్ పైకి వచ్చి మిరప కారం, రాడ్లు,మారణ ఆయుధాలు అన్నింటిని తీసుకొచ్చి స్థానికులను బెదిరించారని వాపోయారు.తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని పక్క గ్రామస్తులైన రాచూరి విజయేందర్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు రాజేందర్ కిరాయి గుండాలు తనను చంపుతామని బెదిరించినట్లు మీడియా ముందు నరేందర్ రెడ్డి వాపోయారు.

**తనపై యూట్యూబర్ల తప్పుడు ప్రచారం..**

తనపై యూట్యూబర్లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి వాపోయారు. ఎన్నారై చెప్పిన మాటలు పట్టుకుని తనపై తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.తన వివరణ లేకుండా అసత్య ఆరోపణలు. యూట్యూబ్ ఛానల్ లపై తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.తనను రాజకీయంగా అడ్డుకునేందుకే కుట్రలు చేస్తున్నారని, కొన్ని యూట్యూబ్ ఛానల్ ను అడ్డం పెట్టుకొని అప్రతిష్టకాలు చేసేందుకు ఎక్కిస్తున్నారని వాపోయారు. హైదరాబాద్ నుండి హిజ్రాలు,రౌడీలను తీసుకువచ్చి గ్రామంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.అసలైన పట్టాదారు ఎక్కడ భూమి కొన్నారు వారు వచ్చి చూసుకుంటే బాగుంటుంది కానీ సంబంధం లేని వ్యక్తులు వచ్చి అన్యాయంగా దౌర్జన్యాలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.

## షాద్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సదుపాయాలు బాగున్నాయి..

**సామాజిక ఆరోగ్యకేంద్రం షాద్ నగర్ ను మిర్యాలగూడా కాయకల్ప్ పీల్డ్ అసిస్టెంట్స్ సందర్శన..**






ప్రజావినికిడి,(షాద్ నగర్): సామాజిక ఆరోగ్యకేంద్రం షాద్ నగర్ ని మిర్యాల గూడ ఏరియా హాసిటల్ బృందం 22.03.2025 నాడు సందర్శిచడం జరిగింది. ఇందులో భాగంగా 8 విభాగాల హాస్పిటల్ ఆఫీస్,శానిటేషన్ %ఢ% హైజీన్,వేస్ట్ మేనేజ్ మెంట్,ఇనెక్షన్ కంట్రోల్,సపోర్ట్ సర్వీసెస్,హైజిన్ ప్రమోషన్,బియాండ్ హాసిటల్ బౌండరీ,ఏకో ఫ్రెండ్లీ ఫెసిలిటీ.. గురించి పరిశీలించి రాష్ట్ర ప్రభుతానికి నివేదిక పంపించడం జరుగుతుందని తెలిపారు.ఇక్కడ అన్నీ విభాగాలు సదుపాయాలు మెరుగ్గా ఉనాయని డా.వై.ప్రజ్ఞా రెడ్డి ఇంచార్జ్ సిఎస్ ఆర్ఎంఓ వారి బృందం ప్రశంసించడం జరిగింది.ఈ కారక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ రెడ్డి, డా.జి.మాధవి దేవి ఆర్ఎంఓ హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ఎస్సి సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్..





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):శనివారంరోజు శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ తాజ్ బాబా ఇఫ్తార్ విందులో అలాగే శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కారం గ్రామానికి చెందిన ఫయాజ్ భాయ్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర ఎస్సి సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ తో కలసి పాల్గొన్న శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ డిస్టిక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి కౌన్సిలర్ లు బండి శ్రీకాంత్ యాదవ్ మాక్కూర్ శ్రీకాంత్ యాదవ్ ఎంపీటీసీ తొంట అశోక్ బంగారం కుమార్ అన్న నజీర్ భాయ్ చంద్ యాదవ్ రవి నాయక్ రవీందర్ నాయక్ రాకేష్ సంజు జగదీష్ ఇమ్రాన్ పాండు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..



ప్రజావినికిడి, (నాంపల్లి):
అసెంబ్లీలో టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం హుస్సేన్ ముజీబ్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వారి చాంబర్ లో ప్రత్యేకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన తరువాత త్వరలో సీఎం దృష్టికి తీసుకువెళ్లిసమస్యలన్నీ పరిష్కరిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ హామీనిచ్చారు.ఈ మేరకు టీఎన్జీవో సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గంజాయి పైన ఉక్కు పాదం

**జైపూర్ ఎసిపి కి ధన్యవాదాలు..**

**చెన్నూర్ నియోజక వర్గం కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజొద్దిన్**



**ప్రజావినికిడి,(మంచిర్యాల):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఎస్ టి పి పి లోని ఎసిపి నివాసంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని యువత చెడు అలవాటులకు పాల్పడకుండా ముఖ్యంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల పైన ఉక్కు పాదం మోపుతూ యువత భవిష్యత్తు నాశనం కాకుండా గంజాయి రవాణాను అరికడుతున్నందుకు జైపూర్ ఎసిపి కి ధన్యవాదాలు తెలిపారు.ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఇప్పటికే ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లయితే మంచిర్యాలలోని డి అడిక్షన్ సెంటర్లో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమవరం మండల వైస్ ప్రెసిడెంట్ ఆవిడపు రవితేజ ,జైపూర్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాజీపేట సతీష్ కుమార్,శిశిందర్ యాదవ్,హరికృష్ణ యాదవ్,అక్షయ్ కుమార్,అజయ్, సయ్యద్ ఇలియాస్, చిప్పకుర్తి అభి,మీసాల అశోక్,సంజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు సిగ్గుచేటు..

**రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్**

**నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి..**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్..**




ప్రజావినికిడి,(షాద్ నగర్):ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయిన తప్పుడు నివేదికలు ఇస్తున్న ఇంటెలిజెన్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలి అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న సందర్భంగా ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునివ్వనప్పటికీ విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర ప్రభుత్వం పై నిప్పులు జరిపారు. విద్యార్థి సంఘాల నాయకులను ఇబ్బంది పెట్టాలని చూస్తే గత ప్రభుత్వం ఏ గతి పట్టిందో భవిష్యత్తులో కూడా ఈ ప్రభుత్వానికి అదే గట్టిపడుతుందని విమర్శించారు.

## వీచిన వడగాలికి నేలకొరిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు..



ప్రజావినికిడి,(జన్నారం):
మండలంలోని శనివారం ఉదయం మొర్రిగుడా గ్రామంలో, శుక్రవారం రాత్రి వీచిన వడ గాలికి నేల వాలిన రైతులు వేసుకున్న మొక్కజొన్న పంటలు నేలరాలాయి. శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ ఆదేశం ప్రకారం పంట నష్టం అంచనా వేయాల్సిందిగా జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ పరిశీలించాలని ఆదేశించారు. మండలంలోని సింగరైపెట్, తిమ్మాపూర్,రాంపూర్, కవ్వాల్,కిష్టపూర్, కలమడుగు గ్రామాలలో కూడా మొక్కజొన్న పంట నేల వాలి నష్టం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆ గ్రామాల్లో పంట నష్టం అంచనా వేశారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యసాయ అధికారిని, పి సంగీత,ఎఇఒ దివ్య, రైతులు పాల్గొన్నారు.

## పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్ అందజేత...



ప్రజావినికిడి,(మంచిర్యాల): జన్నారం మండలకేంద్రంలోని పొనకల్ గ్రామ యువకులకు వాలీబాల్ కిట్ను పిసి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం,దారుఢ్యం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిసి ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్,శ్రీ కోటి జలంధర్,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థి మృతి



**హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:** పదో తరగతి పరీక్ష రాసి సోదరుడితో వస్తున్న యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. పదవ తరగతి పరీక్షలు రాసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. టిఎన్‌జివో కాలనీకి చెందిన యువకుడు, తన సోదరిని పదవ తరగతి పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా.. వాళ్లు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి ఆర్టిసి డబుల్ డెక్కర్ బసు కింద పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె సోదరుడికి గాయాలయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు యువకుడిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

............................................................................

# భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:** హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

..........................................

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

## ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం



**హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:** హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్‌ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

# స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

## బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్



**హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్

## విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:**తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది, కానీ తదుపరి నిర్ణయం తీసుకునేందుకు మరింత సమయం కావాలని, విచారణను మార్చి 24కు వాయిదా వేసింది.

# ఇంధన విధానంపై సమీక్షించాలి !

**హైదరాబాద్మార్చి 22, ప్రజావినికిడి:** కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి.

బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ




చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది.ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు.

# వాననీటిని ఒడిసిపడితే

# రాయలసీమ..ఇక రతనాల సీమే

## రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణం : డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**కర్నూల్మార్చి 22, ప్రజావినికిడి:** దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి

కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీల్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు- రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ



కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు- ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు- చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు- తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను.. అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను.. త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడించారు.

# పోసానినికి బెయిల్..జైల్ నుంచి విడుదల

**గుంటూరు,మార్చి 22, ప్రజావినికిడి:** చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయి, గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శుక్రవారం ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటు-ంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాండ్‌లో ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు- సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు- దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళిపై



గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిత్ర పరిశ్రమపై అసభ్యకరమైన కామెంట్లు చేశాడంటూ ఆయనపై స్థానికులు కేసు పెట్టారు. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటు-న్న ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఓబులవారిపల్లెకు తీసుకెళ్లారు. కోర్టులో హాజరుపరిచారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 22 వరకు ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# టాలీవుడ్ దేశంలోనే ది బెస్ట్ ఇండస్ట్రీ : మోహన్ లాల్



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. గతంలో విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'లూసిఫర్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ నెల 27న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, నిర్మాత దిల్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమను దేశంలోనే ది బెస్ట్ ఇండస్ట్రీ అని అన్నారు. తెలుగు ప్రేక్షకులు నటీనటులను గౌరవించే విధానం తనను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. తన 47 ఏళ్ల కెరీర్‌లో అనేకమంది తెలుగు నటులతో కలిసి పని చేసే అవకాశం లభించిందని, నాగేశ్వరరావుతో కలిసి నటించడం తన అదృష్టమన్నారు. గతంలో తన మలయాళ చిత్రాలు తెలుగులో రీమేక్ అయ్యాయని, ఇప్పుడు తమ సినిమా డైరెక్ట్‌గా తెలుగులోనే విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. 'ఎల్2: ఎంపురాన్' కోసం రెండు సంవత్సరాలు కష్టపడ్డామని మోహన్ లాల్ చెప్పారు. ఈ మూవీ 50 రోజుల ఫంక్షన్‌ను మీ అందరితో కలిసి జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్‌రాజు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. దిల్ రాజు మాట్లాడుతూ... "లూసిఫర్ ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మాలీవుడ్‌లో అత్యధిక బడ్జెట్‌తో తీసిన ఈ సీక్వెల్ ఏ రేంజ్‌లో ఉందో టీజర్, ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ట్రైలర్ అలా చూస్తూనే ఉండిపోయా. ఎంతో గ్రాండియర్‌గా అనిపించింది. స్క్రీన్ మీద మోహన్ లాల్ కనిపిస్తే వావ్ అనిపిస్తుంది. పృథ్వీరాజ్ సుకుమార్ పాన్ ఇండియా డైరెక్టర్ కాబోతోన్నారు. అన్ని భాషల్లో ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.



# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్



కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

# బాలీవుడ్ భామలపై కన్నేసిన మ్యాడ్ బాయ్స్

మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించిన నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బ్లాక్ బస్టర్ మ్యాడ్ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కిన మ్యాడ్ స్క్వేర్ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించగా, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మించాడు. మార్చి 28న మ్యాడ్ స్క్వేర్ ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా చిత్ర యూనిట్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మొత్తం కలిసి సరదాగా ఓ చిట్ చాట్ నిర్వహించి సరదాగా మాట్లాడుకున్నారు. చిట్ చాట్ లో భాగంగా మ్యాడ్ మూవీలో నటించిన బాయ్స్ ను డైరెక్టర్ కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఇప్పుడు మీరంతా హీరోలైపోయారు కదా మీరు నెక్స్ట్ సినిమా చేయాలంటే ఏ హీరోయిన్ తో చేస్తారని డైరెక్టర్ అడిగాడు. దానికి రామ్ నితిన్ తనకు ఆలియా భట్ అంటే ఇష్టమని చెప్పగా లడ్డూ మామ కన్నీ కసూడితి పేరు చెప్పాడు. డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ దీపికా పదుకొణె పేరుని చెప్పగా, సంగీత్ శోభన్ నాకు గుర్తు రావట్లేదన్నాడు. అంతమంది ఉన్నారా అని డైరెక్టర్ అనగానే వెంటనే సంగీత్, త్రిప్తి డిమ్రీ పేరు చెప్పేశాడు. నార్నే నితిన్ జాన్వీ కపూర్ పేరు చెప్పాడు. అయితే ఈ పేర్లన్నీ గమనిస్తే ఇందులో ఏ హీరో సౌత్ హీరోయిన్ పేరు చెప్పలేదు. దానికి కారణమేంటో కూడా సంగీత్ శోభన్ అదే చిట్‌చాట్‌లో తెలిపాడు. ఒకవేళ సౌత్ హీరోయిన్ల పేర్లు చెప్పామంటే వెంటనే అవి థంబ్‌నైల్స్ అయిపోతాయని అందుకే అందరూ తెలివిగా నార్త్ హీరోయిన్ల పేర్లు చెప్పామని సరదాగా చెప్పాడు. దీంతో పాటూ మరో క్రేజీ ప్రశ్న కూడా డైరెక్టర్ ఆ బాయ్స్ ను అడిగాడు. జీవితం మొత్తం మీద మీకు ఒకే సినిమా చూసే ఆప్షన్ ఉంటే ఏ సినిమా చూస్తారని అడగ్గా దానికి సంగీత్ చంటబ్బాయి సినిమా అని చెప్పగా, రామ్ నితిన్ నువ్వు నాకు నచ్చావ్ సినిమా పేరు, లడ్డు నువ్వే నువ్వే అని, నార్నే నితిన్ నాన్నకు ప్రేమతో సినిమా పేర్లు చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. మ్యాడ్ స్క్వేర్ సినిమా మంచి సక్సెస్ అవుతుందని చిత్ర యూనిట్ మొత్తం ఎంతో నమ్మకంగా ఉంది.



# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## యువత గ్రామాలకు, గ్రామాలు దేశానికి వెన్నెముక అనే కాన్సెప్ట్ తో వస్తోన్న

# 'రైస్ మిల్' త్వరలో థియేటర్స్ లో..!!

ప్రజావినికిడి,(సినిమా):
శ్రీ మహా ఆది కళాక్షేత్రం ప్రొడక్షన్స్ నెంబర్ 1గా తెరకెక్కుతున్న చిత్రం 'రైస్ మిల్' యూత్ ఫుల్ డ్రామాగా రూపుదిద్దుకోబోతోన్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్దంగా ఉంది. లౌక్య,మేఘన, హరీష్,కార్తిక్,వరుణ్, కేశవ,దిల్ రమేష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కనున్న ఈ చిత్రంతో సి.ఎం.మహేష్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా ఎమ్.వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ సాయిని నిర్మిస్తున్నారు. బి.ఆర్.రాజేష్ సహా నిర్మాతగా,సుధాకర్ విశ్వనాధుని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యువత గ్రామాలకు, గ్రామాలు దేశానికి వెన్నెముక అనే కాన్సెప్ట్ తో రైస్ మిల్ చిత్ర కథాంశం ఉంటుంది. కేవలం 21 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకొని ఈ వేసవిలో విడుదలకు సిద్దంగా ఉంది. హైదరాబాద్ చుట్టు పక్కల గ్రామాల్లో ఈ చిత్ర షూటింగ్ జరుపుకుంది. ఈ సినిమాలో 5 బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి. ఉగాది సందర్భంగా ఈ




సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేయబోతున్నారు. మేకర్స్,త్వరలో ఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ కానుంది. లౌక్య,మేఘన,హరీష్, కార్తిక్,వరుణ్, కేశవ మరియు దిల్ రమేష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి నిర్మాతలు ఎమ్.వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ శైని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం సతీష్ సాధన్, సినిమాటోగ్రఫీ ఈదర ప్రసాద్,ఎడిటర్ అనుగోజు రేణుకా బాబు,ఫైట్స్ శంకర్.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613